ఫొటో కేసి కాస్సేపు చూచి తనలో తాను నవ్వుకుంటూ "ఆ రోజుల్లో ఏంవి నగలు పెట్టుకునేవాళ్ళో!" అన్నది అమ్మ

"ఏంవమ్మా నన్ను కూడా చూడనియ్యవూ!" అంటూ అన్నపూర్ణ అమ్మ చేతిలోనుంచి ఫొటో తీసుకుంది. అమ్మ చెబితే నమ్మాలిసిందేగాని ఆ ఫొటోలో అమ్మమ్మ గుర్తు పట్టేటట్టు లేదు. ముక్కుకు పుడకలూ, బులాకీ, చెవులకు దుద్దులూ, ఘుడకలూ, మెళ్ళో కంటె, నానుపట్టెడా, జిగినీ గొలుసు, నడుముకు మువ్వల వడ్డాణమూ, చేతులకు మురుగులూ, గండ కడియాలూ, కాళ్ళకు అందెలూ, కడియాలూ మట్టెలు ఉన్నై.

"ఈ ఫొటో తీసినప్పుడు అమ్మమ్మ కెన్నేళ్ళుంటాయి?" అని అడిగింది అన్నపూర్ణ.

"పద్దెనిమిదో, పందొమ్మిదో వుండవూ? అమ్మమ్మకి అయిదో ఏడు" అన్నది అమ్మ.

అదీ నమ్మశక్యంగా లేదు. అమ్మమ్మ నలభైఏళ్ళ దానిలాగా కనబడింది అన్నపూర్ణ కళ్ళకి. అమ్మమ్మ వళ్ళో కూచునే పిల్లలాగా లేదు; తనలాగే ఏ పదేళ్ళో అనిపిస్తుంది. తను ఇప్పుడు అమ్మ ఒళ్ళో కూచుని ఫొటో తీయించుకుంటే ఏమన్నా బాగుంటుందీ?

అన్నపూర్ణ ఆ ఫొటోను తీసుకుపోయి నాన్నకు చూపించింది.

"ఎక్కడ దొరికిందే ఇదీ? ఈ మధ్య కనిపించక పోతే పోయిందనుకున్నా." అన్నాడు నాన్న.

ఇంతలో రాములన్నయ్య వచ్చాడు "ఏంవిటీ నాన్నా

గాదుటే! నేనుమాత్రం చూచానూ?" అన్నదట. "అయితే నువు ఏడాదికోసారన్నా గుడికి పోవేఁ?"అని అమ్మ అడిగిందట. 'నాకు తీరికేదే' అన్నదట అమ్మమ్మ.

అయితే అమ్మమ్మకు మటుకు దేవుడంటే చాలా భక్తి. ఏవో స్తోత్రాలు చదివేది. ఏవేవో పూజలు చేసేది; పురాణాలు వినబోయేది;తరుచు గుడికి వెళ్లేది. అమ్మమ్మకు లేని దైవభక్తి అమ్మమ్మ కెట్లావచ్చిందని అన్నపూర్ణ ఆశ్చర్యపడేది. అమ్మమ్మ మిన్ను విరిగి మీదపడినా చలించకుండా రాయల్లే వుండేది. అమ్మమ్మకు ఎప్పుడూ దేన్ని గురించో ఆందోళనే.

అమ్మ మరోరకం. పూజలూ, స్తోత్రాలూ, గుడి ప్రదక్షిణాలు లేవుగాని అమ్మకు దేవుడంటే నమ్మకంవుంది. భయంకూడా వుంది. ఒకసారి రాములన్నయ్యకు జబ్బుచేస్తే వైద్యం చేయించారు. వైద్యం దారి వైద్యానిది. జబ్బుదారి జబ్బుదీ అయింది. "ఏమండీ ఏడుకొండలవాడికి మొదు కట్టనా?" అని అడిగింది అమ్మ నాన్నని.

"ఏమో, నీకు తృప్తి కలిగేటట్టయితేకట్టు.... దేవుడు లంచాలకు పాల్పడతాడనుకోవడం నాకంత ఇష్టంలేదు" అన్నాడు నాన్న.

జబ్బులోకూడా రాములన్నయ్య, 'దేవుడూ లేడు, గీముడూ లేడు' అన్నాడు. అమ్మ అంకిళ్ళు నొక్కుకుని, నువ్వూరుకోరా, నీకు పుణ్యం వుంటుందీ,' అన్నది.

తరవాత రాములన్నయ్యకు నయమయింది.అందరూ కలిసి తిరపతి వెళ్ళనూ వెళ్లారు. తిరపతినుంచి తిరిగి వచ్చిన

